సంపుటి (Volume) : 64 సంచిక (Issue) : 345
హైదరాబాద్ (Hyderabad)
పేజీలు (Pages) : 10 వెల (Price) : 6.00
5-4-2026 ఆదివారం
Published from: Hyderabad | Karimnagar | Nizamabad | Suryapet | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Kurnool | Anantapur | Nellore
www.prabhanews.com

Estd. 1938
# ఆంధ్రప్రభ
Andhraprabha
Journalism first!



కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
sricharanamedia.in




## బాసర అభివృద్ధికి రూ. 225 కోట్లతో మాస్టర్‌ప్లాన్

- రాష్ట్రంలోని ఆలయాల్లో తిరుమల తరహా నిబంధనలు
- రాజకీయ సభలు, జెండాలకు నో ఎంట్రీ
- సంప్రదాయాలకు అనుగుణంగా బాసర ఆలయ అభివృద్ధి
- పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట
- బ్యాటరీ వాహనాలకే ప్రాధాన్యం
- బాసర జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిపై సమీక్షలో సీఎం రేవంత్
- మాస్టర్‌ప్లాన్‌కు ఆమోదం.. జీవో జారీ


**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధికి రూ. 225కోట్లతో మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నామని ➪ 3వ పేజీలో...

# అసెంబ్లీ స్థానాలు ముక్కలు చెక్కలు!

రిజర్వేషన్లు తారుమారు.. బలాబలాలు తలకిందులు

డీ లిమిటేషన్‌తో మారుతున్న రాజకీయ ముఖచిత్రం

- సరిహద్దుల మార్పుతో అసెంబ్లీ స్థానాలు అస్తవ్యస్తం
- గ్రేటర్ పరిధిలో నియోజకవర్గం మూడు ముక్కలు
- సగానికి పైగా నియోజకవర్గాల్లో రిజర్వేషన్ల మార్పులు
- స్థానిక సంస్థలలోనూ గందరగోళం
- అర్బన్‌లో భారీగా పెరగనున్న సీట్లు
- మల్కాజ్‌గిరి పార్లమెంట్ మూడు లోక్‌సభ స్థానాలుగా మారే అవకాశం
- కరీంనగర్, నిజామాబాద్ సిటీల్లో ఇద్దరేసి ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా తలపెట్టిన డీలిమిటేషన్‌పై ఇప్పటి నుంచే ఆందోళన మొదలైంది. ఈ ప్రక్రియ పూర్తయితే, తెలంగాణాలో రాజకీయ, భౌగోళిక పరిస్థితులన్నీ ఆగమాగం కానున్నాయి. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ, రిజర్వేషన్ల మార్పులతో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ఇప్పటికే ఈ అంశంపై క్షేత్రస్థాయి వరకూ విస్తృతంగా చర్చ జరుగుతోంది. సరిహద్దుల మార్పులతో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల నైసర్గిక స్వరూపం అస్తవ్యస్తం కానుంది. కొత్త సమీకరణాలతో ఇప్పుడున్న రిజర్వేషన్ల లెక్కలు సమూలంగా మారనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రతి నియోజకవర్గం మూడు ముక్కలు కానుంది. అటు రాష్ట్రమంతా దాదాపు సగానికి పైగా నియోజకవర్గాల్లో రాజకీయ ➪ 3వ పేజీలో...

### ఆరు జోన్లలో ఏకకాలంలో

# ఆక్రమణల కూల్చివేతలు

జీహెచ్ఎంసీ కొరడా

- ఫుట్‌పాత్‌లపై ఉన్న నిర్మాణాలన్నీ తొలగింపు
- తిరగబడ్డ ఆక్రమణదారులు
- పోలీసుల రంగ ప్రవేశం
- మోండా మార్కెట్‌లో హై టెన్షన్
- పోలీస్‌స్టేషన్ ముట్టడి
- మొత్తం 790 కూల్చివేతలు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై జీహెచ్ఎంసీ యంత్రాంగం కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో మొత్తం ఆరు జోన్లల్లో కూల్చివేతలు చేపట్టి ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. కొన్నేళ్లుగా రాజకీయ నాయకుల ప్రమేయంతో ఫుట్‌పాత్‌లపై నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేసుకుంటున్న వారిలో ఏ ఒక్కరినీ ➪ 3వ పేజీలో...

### క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలు

# భారాస కైవసం

- క్యాతనపల్లి చేజారడంతో మంత్రి వివేక్‌కు కోలుకోలేని షాక్
- భారాస- సీపీఐ క్యాతనపల్లిలో... భారాస- భాజపా ఇబ్రహీంపట్నంలో ఒప్పందాలు
- రెండు చోట్ల ముగిసిన మున్సిపల్ చైర్‌పర్సన్‌ల ఎన్నిక
- ఇబ్రహీంపట్నంలో సమావేశాన్ని బహిష్కరించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి వర్గీయులు
- ఖానాపూర్‌లో కౌన్సిలర్ల వివాదంతో ఎన్నిక వాయిదా

3



ఇబ్రహీంపట్నం చైర్ పర్సన్ సుదర్శన్‌రెడ్డి



క్యాతనపల్లి చైర్ పర్సన్ డా|| జి. సంధ్యారాణి

# కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి

తాళాలు పగులగొట్టి చొచ్చుకుపోయిన కాంగ్రెస్ శ్రేణులు • ఫర్నీచర్ ధ్వంసం.. సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు

- కేసీఆర్ అందుబాటులో ఉండాలని లేకుంటే ఫాంహౌస్ ముట్టడిస్తామని డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి హెచ్చరిక
- ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు
- సీఎం రేవంత్ ఫొటో తొలగింపు
- పోలీస్‌స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు
- ఇది ప్రజాస్వామ్యంపై దాడి: హరీష్‌రావు



**గజ్వేల్ (సిద్దిపేట జిల్లా), ఆంధ్రప్రభ :** మాజీ సీఎం, ప్రతిపక్షనేత, బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కార్యాలయాన్ని ముట్టడించి, కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గం ప్రజలకు అందు బాటులోకి రావాలని కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున కేసీఆర్ క్యాంపు కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. ఉదయం పదకొండు ➪ 2వ పేజీలో...



## అబద్ధాల్లో రేవంత్‌కు ఆస్కార్!

- ఆరు గ్యారెంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా
- లేదంటే రేవంత్ రాజీనామా చేస్తారా?
- కేరళ మీడియాతో తెలంగాణలో టూర్‌కు సిద్ధమా?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్

**హుజురాబాద్, ఆంధ్రప్రభ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలవుతున్నాయని చెప్పడం పచ్చి అబద్ధమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అబద్ధాలాడటంలో ➪ 3వ పేజీలో...



9

## ఎల్డీఎఫ్‌కు కౌంట్‌డౌన్!

కేరళలో ఇక నిష్క్రమణే

- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు
- భాజపాకు మహిళ, యువత మద్దతు అపూర్వం
- కమలం విజయం ఖాయం
- కేరళ ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మోదీ

### గెలుపే లక్ష్యంగా

# దేవభూమిలో కూటముల పోరు

యూడీఎఫ్‌కు అగ్ని పరీక్ష..

ఎల్డీఎఫ్ కొత్త చరిత్ర?

- హోరా హోరీగా ప్రచారం
- హ్యాట్రిక్‌పై సీఎం పినరయి విజయన్ ధీమా
- గ్రూప్‌ల లడాయితో మునుగుతున్న హస్తం
- కాంగ్రెస్ కూటమికి సవాల్‌గా మారిన ఎన్నికలు
- 1980 నుంచి రెండు కూటముల మధ్యే పోరు
- హిందూ ఓటర్లపై బీజేపీ గురి
- బలం పెంచుకునేందుకు ప్లాన్



**న్యూ ఢిల్లీ, ఆంధ్రప్రభ బ్యూరో :** కేరళ రాష్ట్రం పేరు కేరళంగా మారడమే కాదు.. ఇప్పుడు ఆ రాష్ట్ర ఎన్నికల ప్రచారం సైతం మారుతోంది. కొన్ని దశాబ్ధాలుగా ద్వితీయంగా సాగిన పోటీ ఇప్పుడు త్రిముఖంగా మారుతోంది. కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య బీజేపీ సైతం ఎదిగేందుకు ఆరాటపడుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో కేరళంను బీజేపీ నేతలు టార్గెట్ చేశారు. ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయి నుంచి నిర్వహిస్తోంది. అధికారంలోకి వచ్చేంత అవకాశం లేకున్నా, భవిష్యత్‌లో పార్టీ బలోపేతం దిశగా ➪ 9వ పేజీలో...



9

## ఎల్డీఎఫ్,ఎన్డీయే కోవర్ట్ డీల్!

- మైనార్టీలపై దాడి చేస్తున్నవారితో విజయన్‌కు సంబంధాలు
- ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనుక అదృశ్య హస్తం.. అది విద్వేషాన్ని వ్యాపింపజేస్తోంది
- కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ





### అది కమ్యూనిజం కాదు..

# గూండాయిజం!

- పాలన, మానవీయ విలువలు దారుణంగా పడిపోయాయి
- నిరుద్యోగం పెరిగి ఇతర ప్రాంతాలకు వలసలు ఎక్కువయ్యాయి
- తెలంగాణలో మేమిచ్చిన ఎన్నికల హామీలు అమలు చేస్తున్నాం
- అనుమానం ఉంటే వచ్చి చూడండి
- వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** కేరళలో పరిపాలన దారుణంగా పడిపోయిందని, శబరిమల ఆలయంలో కుంభకోణం జరిగిందన్న ఆరోపణలు ఉన్నా దానిపై అతీగతీ లేదనీ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. శనివారం ఆయన కేరళ రాష్ట్రంలోని పతనం తిట్ట అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోయిందని, ఫలితంగా పొట్ట చేత పట్టుకొని కేరళ యువత ➪ 3వ పేజీలో...



## రసవత్తరం... అరవ పాలిట్రిక్స్!

- డీఎంకే, బీజేపీతో పొత్తుకు టీవీకే దూరం
- ఒంటరిగా బరిలోకి దిగిన దళపతి విజయ్
- ద్రవిడ వాదంతో పాటు స్థానికత నినాదం
- అధికారం తమదేనంటున్న డీఎంకే
- విజయ్ చీల్చే ఓట్లపై అన్నా డీఎంకే ఆశలు
- బీజేపీ వ్యూహాలను తిప్పికొడుతున్న డీఎంకే

9

# ఒప్పందమా? నరకమా!

ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం



మిగిలింది 48 గంటలే... హర్మూజ్‌ను తెరవకపోతే ప్రళయమే!



- బుషెహర్ అణుకేంద్రంపై దాడులు
- రెండు పెట్రోకెమికల్ ప్లాంట్లపైనా బాంబులు
- రేడియేషన్ లీకేజీ లేదని వెల్లడి
- యూఎస్‌ను దెబ్బకొట్టామన్న ఇరాన్
- 24 గంటల్లో 3 యుద్ధవిమానాలు కూల్చేశామని వెల్లడి

7


ఆంధ్రప్రభ వాట్సాప్ చానల్
న్యూస్ కోసం.. స్కాన్ చేయండి
వార్తలన్నీ పూర్తిగా ఉచితం
epaper.prabhanews.com
ఆంధ్రప్రభ ANDHRA PRABHA
ఆంధ్రప్రభ WEB